Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 5] AMARAVATI, THURSDAY, 20th MAY 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th May, 2021.

## L. A. BILL No. 5 of 2021.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH SURVEY AND BOUNDARIES ACT, 1923.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Survey and Boundaries (Amendment) Act, 2021. Short title and commencement

(2) It shall be deemed to have come into force on and from the 11th January, 2021.

**2.** In the Andhra Pradesh Survey and Boundaries Act, 1923 (herein after referred to as the Principal Act), in section 3, Amendment of section 3. Act No. VIII of 1923.

(i) for clause (ii), the following shall be substituted, namely,-

"(ii) Government Lands :- 'Government Lands' mean such land(s) which are vested in Government by operation of Law and including Government owned lands.

(ii) after clause (ii) as so amended, the following new clause shall be inserted,-

"(ii)-A. Land:- 'Land' means All land whether owned by Government or otherwise."

Amendment to title of Chapter II.

3. In the principal Act, in Chapter II for title "The Survey of Government lands", the title "Survey of Lands" shall be substituted.

Amendment of section 5..

4. In the Principal Act, for section 5, the following shall be Substituted namely,-

"(5) State Government may direct the Survey of land(s) or of any boundary of such land(s):-

The State Government or, subject to the control of the State Government, any officer or authority to whom this power may be delegated by it may by notification order a survey of any land owned by Government or otherwise."

Amendment of section 12.

5. In the principal Act, in section 12, in clause (a), for the words "sixty (60) days" where ever it occurs, the words "thirty (30) days" shall be substituted.

Amendment of section 13.

6. In the principal Act, in section 13, after the words "village chavadi", the words "Village Secretariat, Ward Secretariat" shall be inserted and for the words "of the village to which the survey relates", the words "of the village/ward to which the survey relates" shall be substituted.

Amendment of section 16.

7. In the principal Act, in section 16,

(i) for the marginal heading along with opening portion, the following shall be substituted, namely, -

"Duties of Village officer/Ward officer:- It shall be the duty of every Village officer / Ward Officer:"

(ii) after clauses (a) and (b) the following explanation shall be inserted namely, -

**"Explanation:**

Village Officer: Village Officer shall include Panchayat Secretary, Village Surveyor and Village Revenue Officer.

Ward Officer: Ward Officer shall include Ward Amenities Secretary, Ward Planning Secretary and Ward Revenue Secretary."

Repeal and Savings

8. (1) The Andhra Pradesh Survey and Boundaries (Amendment) Ordinance, 2021 (Ordinance No. 2 of 2021) is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh has taken up Resurvey as one of the flagship programme under "Suparipalana". In G.O.Ms.No.352, Revenue (Lands.IV) Department dt. 17-11-2020 have accorded administrative approval to take up Resurvey Project in the entire State utilizing the hybrid technology including drones, Rovers, Continuous Operating Reference Stations (CORS) Network. The resurvey project shall include all agricultural lands, village sites in Gram Panchayats and also urban lands. Accordingly, the Government have launched the Re-survey Project under the name of 'YSR Jagananna Shaswata Bhu Hakku mariyu Bhu Rakshå Pathakam' (శ్రీ వై యస్ ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం) on 21st December, 2020.

In this scenario, the existing Act i.e. Andhra Pradesh Survey and Boundaries Act, 1923 (Act No. VIII of 1923) was enacted a century back with rules and regulations in accordance to the traditional methodology and equipment used at that time. Now the Government is taking up the Resurvey Activity using the latest technology and advanced equipment like CORS Network and drones to provide land parcel data with global standards for creating good proof land records. Thus, the Act needs modification in accordance to the methodology and technology to be used for Resurvey.

The Commissioner, Survey Settlements and Land Records, A.P. has proposed certain amendments to the Andhra Pradesh Survey and Boundaries Act, 1923 as per the needs of resurvey conducted from December 21st 2020.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Survey and Boundaries Act, 1923 (Act VIII of 1923) suitably.

As the Legislature of the State was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Survey and Boundaries (Amendment) Ordinance, 2021 (Andhra Pradesh Ordinance 2 of 2021) was promulgated by the Governor on the 8th January, 2021.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**DHARMANA KRISHNA DAS**
DEPUTY CHIEF MINISTER
REVENUE, STAMPS & REGISTRATIONS

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Survey and Boundaries (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

DHARMANA KRISHNA DAS
DEPUTY CHIEF MINISTER
REVENUE, STAMPS & REGISTRATIONS

P. BALAKRISHNAMACHARYULU,
Secretary to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2021, మే నెల, 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2021లోని 5వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2021, జనవరి 11వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

1923లో VIIIవ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని, 3వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (ii)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(ii) ప్రభుత్వ భూములు :- 'ప్రభుత్వ భూములు' అనగా ప్రభుత్వ స్వామిత్వ భూములతో సహా శాసనమును అమలుచేయుట ద్వారా ప్రభుత్వములో నిహితమైనట్టి భూమి (భూములు) అని అర్థము.

(ii) ఆ విధముగా సవరించబడిన ఖండము (ii) తరువాత ఈ క్రింది క్రొత్త ఖండమును చొప్పించవలెను,-

"(ii)-ఎ. భూమి :- 'భూమి' అనగా ప్రభుత్వ స్వామిత్వములో లేదా ఇతర విధముగా ఉన్ననూ లేకపోయిననూ, మొత్తము భూమి అని అర్థము."

అధ్యాయము IIలోని శీర్షికకు సవరణ.

3. ప్రధాన చట్టపు, అధ్యాయము IIలోని "ప్రభుత్వ భూముల సర్వే" అనే శీర్షికకు బదులుగా "భూముల సర్వే" అనే శీర్షికను ఉంచవలెను.

5వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 5వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(5) రాష్ట్ర ప్రభుత్వము, భూమి (భూములు) యొక్క సర్వే లేదా అట్టి భూమి (భూములు) యొక్క సరిహద్దు గురించి:-

రాష్ట్ర ప్రభుత్వము లేదా రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణకు లోబడి, అధిసూచనా ఉత్తరువు ద్వారా ఈ అధికారము ప్రత్యాయోజనము చేయబడునట్టి ఎవరేని అధికారి లేదా ప్రాధికారి, ప్రభుత్వ స్వామిత్వములో లేదా ఇతర విధముగా ఉన్న ఏదేని భూమిని సర్వేకు ఆదేశించవచ్చును."

12వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు, 12వ పరిచ్ఛేదములోని ఖండము(ఎ)లో "అరువది (60) దినములు" అను పదములకు బదులుగా, అవి ఎక్కడ వచ్చిననూ, "ముప్పది (30) దినములు" అను పదములను ఉంచవలెను.

13వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టపు, 13వ పరిచ్ఛేదములో, "గ్రామ చావడి" అనే పదముల తరువాత, "గ్రామ సచివాలయము, వార్డు సచివాలయము" అను పదములను చొప్పించవలెను మరియు "సర్వే సంబంధించిన గ్రామము యొక్క" అను పదములకు బదులుగా "సర్వే సంబంధించిన గ్రామము/వార్డు యొక్క" అను పదములను ఉంచవలెను.

16వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టపు, 16వ పరిచ్ఛేదములో,

(i) ప్రారంభ భాగముతో సహా ఉపశీర్షికకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,

"గ్రామ అధికారి/వార్డు అధికారి యొక్క విధులు:- ప్రతి గ్రామ అధికారి/వార్డు అధికారి కర్తవ్యమై ఉండవలెను"

(ii) ఖండములు (ఎ) మరియు (బి) తరువాత ఈ క్రింది విశదీకరణను చొప్పించవలెను, అదేదనగా,-

"విశదీకరణ :

**గ్రామ అధికారి :** గ్రామ అధికారి అను పదబంధ పరిధిలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్వేయరు మరియు గ్రామ రెవెన్యూ అధికారి చేరియుందురు.

**వార్డు అధికారి :** వార్డు అధికారి అను పదబంధ పరిధిలో వార్డు సౌకర్యాల కల్పనా కార్యదర్శి, వార్డు ప్రణాళికా కార్యదర్శి మరియు వార్డు రెవెన్యూ కార్యదర్శి చేరియుందురు."

రద్దు మరియు వ్యావృత్తులు.

8. (1) ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 2వ అధ్యాదేశము) ఇందు మూలముగా రద్దు చేయడమైనది.

(2) ఆ విధంగా రద్దు చేయబడినప్పటికీ, అట్టి అధ్యాదేశము క్రింద ఏదైనా చేసినది లేదా తీసుకున్న చర్య ఏదీ, ఈ చట్టము క్రింద చేయబడినట్లు లేదా తీసుకొనబడినట్లుగానే భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 'సుపరిపాలన' క్రింద రీసర్వేను ఒక పతాక కార్యక్రమముగా చేపట్టినది. డ్రోన్లు, రోవర్లు, నిరంతర ఆపరేటింగ్ రిఫరెన్సు స్టేషన్ల (సిఓఆర్‌యస్) నెట్‌వర్క్‌తో సహా హైబ్రిడ్ సాంకేతికతను ఉపయోగించి రాష్ట్రము మొత్తములో రీసర్వే ప్రాజెక్టును చేపట్టుటకు 17-11-2020వ తేదీగల రెవెన్యూ (భూ.IV) శాఖ, యమ్.యస్.నెం.352 జి.ఓ. ద్వారా పరిపాలనా ఆమోదమునకు ఇచ్చింది. రీసర్వే ప్రాజెక్టునందు అన్ని వ్యవసాయ భూములు, గ్రామ పంచాయతీలలోని గ్రామ స్థలములు మరియు పట్టణ భూములు కూడా చేరి ఉన్నాయి. తదనుసారముగా, ప్రభుత్వము 2020, డిసెంబరు 21వ తేదీన 'వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకము' అను పేరు క్రింద రీసర్వే ప్రాజెక్టును ఆరంభించుటకు నిర్ణయించినది.

ఈ పరిస్థితులలో, ప్రస్తుతమున్న చట్టము అనగా ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 (1923లోని VIIIవ చట్టము) ఒక శతాబ్దము క్రిందట అప్పటి నియమములు మరియు వినియమములతో ఆ సమయములో ఉపయోగించిన సాంప్రదాయక పద్ధతులు మరియు పరికరముల కనుగుణముగా చేయబడినది. ఇప్పుడు ప్రభుత్వము, సిఓఆర్‌యస్ నెట్‌వర్క్ మరియు డ్రోన్‌ల వంటి అధునాతన సాంకేతికత మరియు అభివృద్ధి చెందిన పరికరాలను ఉపయోగించి సరియైన రుజువు కలిగిన భూ రికార్డులను సృష్టించుట కొరకు ప్రపంచ ప్రమాణాలతో కూడిన భూ పార్సెల్ డేటాను ఏర్పాటు చేయుటకై రీసర్వేను చేపడుతున్నది. ఆప్రకారంగా, రీసర్వే కొరకు ఉపయోగించునట్టి క్రమ పద్ధతి మరియు సాంకేతిక పరిజ్ఞానము ననుసరించి చట్టమును మార్పు చేయవలసిన అవసరమున్నది.

కమీషనరు, సర్వే సెటిల్‌మెంటులు మరియు భూ రికార్డులు, ఆంధ్రప్రదేశ్, 2020, డిసెంబరు 21వ తేదీ నుండి నిర్వహించిన రీసర్వే యొక్క అవసరాల మేరకు ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923నకు కొన్ని సవరణలను ప్రతిపాదించారు.

తదనుసారముగా, ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టము, 1923 (1923లోVIIIవచట్టము)ను తగిన విధంగా సవరించవలెనని నిర్ణయించినది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, అప్పట్లో అధివేశనములో లేనందుననూ మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందుననూ, గవర్నరు, ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 2021, జనవరి 8వ తేదీన జారీ చేసారు.

పై నిర్ణయాన్ని అమలుచేయుటకై పై అధ్యాదేశము స్థానే ఈ బిల్లును ప్రవేశపెట్టడమైనది.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.